www. BADRADRINEWS.COM

# భద్రాద్రి న్యూస్

www. BADRADRINEWS TELUGU DEGITAL

తెలుగు డిజిటల్

5PM

3-07-2025

భద్రాచలం పోలీస్ స్టేషన్ వెళ్లే దారిలో తాజాగా నిర్మిస్తున్న బహుళ అంతస్తు భవనం



# భద్రాచలంలో ఐటీడీఏ ఉన్నట్లా..లేనట్లా


## ఐఏఎస్ ఇలాకాల్లోనే అక్రమ కట్టడాలు ఆగట్లేదు

- బహుళ అంతస్తుల పునాదుల్లో గిరిజన చట్టం
- రామయ్య సన్నిధిలోనే రాజ్యమేలుతున్న అరాచకం
- కనుమరుగవుతున్న 1/70 చట్టం
- ఆదివాసీ ఉద్యమాలు అటకె క్కినట్లేనా?
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాలనా వ్యవస్థ పడుకుందా..?
- హద్దులు దాటి మరీ అక్రమ నిర్మాణాలు
- గిరిజన చట్టాలను రక్షించుకోలేకపోతున్న ఆదివాసీ నేతలు
- కమ్యూనిస్టులు సైతం కళ్ళున్నా చూడలే మ్మంటున్నారు
- భద్రాచలంలో బహుళ అంతస్తుల దందా
- మామూళ్ల మత్తులో అధికారులు
- డబ్బుకు దాసోహమైన సంఘాలు పార్టీలు
- ప్రమాద గాయం మానకముందే వెలుస్తున్న బహుళఅంతస్తులు

ఆదివాసి చట్టాలను అమలు చేయటం వాటిని పరిరక్షించడం వంటి ప్రధాన బాధ్యతను పోషిస్తున్న ఐటిడిఏ నిర్వీర్యం అవుతోందా..? గిరి జన చట్టాన్ని అపహాస్యం చేసేలా సాగుతున్న అడ్డగోలు దందాలను అడ్డుకోలేకపోతుందా...? ఐఏఎస్‌ల ఇలా కాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరాచక శక్తుల ఆటలే సాగుతు న్నాయా..? 1/70 చట్టానికి విరుద్ధంగా భద్రాద్రిలో పాలన సాగుతోందా..? అని అనేక ప్రశ్నలకు జిల్లాలో కనిపిస్తున్న దొడ్డిదారి పనులను చూస్తుంటే నిజమే అనిపిస్తుంది.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం కేంద్రంగా సాగుతున్న దొడ్డిదారి వ్యవహారాలపై భద్రాద్రిన్యూస్ ప్రత్యేక కథనం..



భద్రాచలంలో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం ( ఫైల్ ఫోటో )



అనుమతులు లేకుండా నిర్మించిన ఈ భవనమే కూలింది. (ఫైల్ ఫోటో )

భద్రాద్రి న్యూస్ భద్రాచలం

---



### 14న తిరుమలగిరికి సీఎం రాక

**కొత్తరేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమ సభ**

సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 14న తిరుమలగిరికి రానున్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మరో ప్రతిష్టాత్మక పథకం ప్రారంభోత్సవానికి వేదిక కాబోతోంది. రేషన్‌కార్డుల ద్వారా నిరుపేదలకు ఉచితం గా సన్న బియ్యం ఇచ్చే పథకాన్ని ఇటీవల సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తాజాగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో నిర్వహించే బహిరంగసభ ద్వారా ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ప్రకటించారు.



### హ్యామ్ రోడ్లు.. త్వరలోనే టెండర్లకు పిలుపు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హ్యామ్ రోడ్లను ఫైనల్ చేశామని.. త్వరలోనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈరోజు (గురువారం) ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయం లో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియా తో మాట్లాడు తూ.. హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని వెల్లడించారు.



### వరంగల్ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్..

**మీనాక్షి నటరాజన్‌తో కొండా దంపతుల భేటి**

తెలంగాణలో వరంగల్ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. గతంలో సమంత విషయంలో నాగార్జున ఫ్యామిలీపై మంత్రి కొండా సురేఖ వివాదస్పద చేయగా.. ఇటీవలే ఆమె భర్త కొండా మురళీ.. ఎన్నికల్లో 70 కోట్లు ఖర్చు పెట్టామంటూ వ్యాఖ్యానించి కొత్త చర్చకు తెరదీశారు. వీళ్ల వ్యాఖ్యలతో కాంగ్రెస్ పెద్దలు తలలు పట్టుకోగా.. రెండు రోజుల క్రితం వారి కూతురు కొండా సుస్మిత మరో వివాదానికి తెరలేపారు.

భద్రాద్రి న్యూస్
తెలుగు దిన పత్రిక
03-07-2025

# భద్రాచలంలో ఐటీడీఏ ఉన్నట్లా..లేనట్లా

దక్షిణ అయోధ్యగా పేరు ఉన్న భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ చట్టం ఆణ గదొక్కబడింది.. ప్రస్తుతం ఈ చట్టం చెప్పుకోవడాని కి కాగితాల్లో చదువుకోవడానికి మాత్రమే పరిమితమైంది. గిరిజన చట్టాలను పరిరక్షించే గురుతరమైన బాధ్యతను నిర్వర్తించేలా ఏర్పాటు అయినా ఐటీడీఏ సాక్షిగానే భద్రాచలంలో చట్టవిరుద్ధమైన అక్రమాలు యదేచ్ఛగా సాగిపోతున్నాయి.. చట్టబద్ధమైన నిబంధనలను అవినీతి పునాదుల్లో తొక్కి పెట్టి భద్రాద్రి సాక్షిగా అడ్డగోలు దందాలు సాగిస్తున్న వారికి అధికారులు సైతం వంత పాడటం విశేషం. ఐఏఎస్ ల ఇలాకాగా పేరు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన చట్టం దాదాపు నిర్వీర్యం అయిపోయిందనే చెప్పొచ్చు. ఈ జిల్లాలో భద్రాచలం తో సహా జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ చట్టం అమల్లో ఉన్న అనేక ప్రాంతాల్లో అడ్డగోలుగా బహుళ అంతస్తుల నిర్మాణాలు సాగుతున్నా పట్టించుకోవడం లేదు. భద్రాచలంలో నిబంధనలకు విరుద్ధంగా ఐదు అంతస్తులు నిర్మించిన ఓ భవనం ఇటీవల కుప్పకూలిపోయి కార్మికుడు చనిపోయిన సంఘటన మరవకముందే అక్కడ మళ్లీ బహుళ అంతస్తుల నిర్మాణాలు శరవేగంగా సాగిపోతున్నాయి. భద్రాచలం పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారిలో రామాలయం వైపు అయిదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బహుళ అంతస్తుల నిర్మాణాలకు చట్టప్రకారం అనుమతులు లేకున్నా నిర్మాణదారులు డబ్బులు ఎరగా చూపించి అటు అధికారులను ఇటు సంఘాలను పార్టీలను లోబర్చుకొని ఇష్టారాజ్యంగా కోట్ల రూపాయలు వెచ్చించి పెద్ద పెద్ద భవనాలను నిర్భయంగా నిర్మిస్తున్నారు. ప్రశ్నించాల్సిన శక్తులు పైసలకు దాసోహం కావడంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. నైతిక విలువలను తాకట్టు పెట్టేసుకున్న అవినీతి అధికారులు సైతం అక్రమార్కుల పంచన చేరి డూ డూ బసవన్నలలా ప్రవర్తిస్తున్నారు. ఆదివాసి సంఘాలు సైతం తమ ప్రయోజనాల కోసం ఏర్పాటైన చట్టాన్ని కాపాడుకోలేని దుస్థితిలోకి వెళ్లిపోయారు. గిరిజన చట్టం పరిరక్షణ కోసం పాటుపడాల్సిన ఎర్ర పార్టీలు సైతం అక్రమ నిర్మాణదారుల ఎరలో చిక్కుకోవడంతో భద్రాచలం ఏజెన్సీలో 1/70 చట్టం బహుళ అంతస్తుల పునాదుల్లో చిక్కుకొని విలవిలాడుతుంది..







# 14న తిరుమలగిరికి ముఖ్యమంత్రి రాక



సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 14న తిరుమల గిరికి రాను న్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మరో ప్రతిష్టాత్మక పథకం ప్రారంభోత్సవానికి వేదిక కాబోతోంది. రేషన్ కార్డుల ద్వారా నిరుపేదలకు ఉచితం గా సన్న బియ్యం ఇచ్చే పథకాన్ని ఇటీవల సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.తాజాగా కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో నిర్వహించే బహిరంగసభ ద్వారా ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి బుధవారం ప్రకటించారు. ఈ నెల 14న తిరు మలగిరి పట్టణంలో నిర్వ హించే ఈ బహి రంగసభకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క హాజరవుతారని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు పదేళ్ల తర్వాత కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తుండడంతో ఉమ్మడి జిల్లాలో పెద్ద ఎత్తున కొత్తరేషన్‌కార్డులు రాబోతున్నాయి.

## కొత్తరేషన్‌కార్డుల ఎంపిక పూర్తయ్యేలా..

కొత్తరేషన్‌కార్డులను ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి పంపిణీ చేయను న్న నేపథ్యంలో ఈనెల 13 లోపే కొత్తరేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశాలమేరకు పౌరసరఫరాలశాఖ, రెవ న్యూశాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. గతంలో మీసేవా ద్వారా వచ్చిన దరఖాస్తులు, ప్రజాపాలన దరఖాస్తులతోపాటు, ఇటీవల సేకరించిన దరఖాస్తులను అన్ని కోణాల్లో వడపోస్తున్నారు. క్షేత్రస్థాయిల్లో ఇప్పటికే పరిశీలించారు. ఉమ్మడి జిల్లాలో దరఖాస్తులు భారీగా రావడంతో ఆచితూచి ఎంపిక చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు నల్లగొండ జిల్లాలో 51వేల దరఖాస్తులు, సూర్యాపేట జిల్లాలో 46వేలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 34,316 దరఖాస్తులకు సంబంధించి వెరిఫికేషన్ పూర్తిచేశారు. ఇంకా దాదాపు లక్ష వరకు దరఖాస్తులు పరిశీలించాల్సి ఉంది. వీటన్నింటినీ పరిశీలించి 13వ తేదీలోపు కొత్త కార్డుల జాబితా విడుదల చేయాలని అధికారులు పనిచేస్తున్నారు.

## నిధులు రాబట్టేందుకు ఎమ్మెల్యే యత్నాలు

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గంలో పలు పథకాలు, ప్రాజెక్టులకు సంబంధించి నిధులు రాబట్టేందుకు హామీలు పొందేందుకు ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రధానంగా మూసీ కాల్వల పెండింగ్ పనులు, రాచకాల్వ, దేవాదుల చివరి దశ కాల్వల పనులు, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వలు, కేతిరెడ్డి కాల్వకు నిధుల కోసం ఎమ్మెల్యే ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలతోపాటు, ఏటీసీ,స్కిల్‌డెవల్‌పమెంట్ సెంటర్ ఏర్పాటుకు సీఎం నుంచి హామీ పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. వీటితోపాటు ఎత్తిపోతల పథకాలు, రోడ్ల నిర్మాణాలకు నిధులు సాధించేందుకు ఈ సభనుంచి హామీ పొందుతారని కాంగ్రెస్ క్యాడర్‌లో చర్చ సాగుతోంది.

# వరంగల్ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్..



తెలంగాణలో వరంగల్ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. గతంలో సమంత విషయంలో నాగార్జున ఫ్యామిలీపై మంత్రి కొండా సురేఖ వివాదస్పద చేయగా.. ఇటీవలే ఆమె భర్త కొండా మురళీ.. ఎన్నికల్లో 70 కోట్లు ఖర్చు పెట్టామంటూ వ్యాఖ్యానించి కొత్త చర్చకు తెరదీశారు. వీళ్ల వ్యాఖ్యలతో కాంగ్రెస్ పెద్దలు తలలు పట్టుకోగా.. రెండు రోజుల క్రితం వారి కూతురు కొండా సుస్మిత మరో వివాదానికి తెరలేపారు. పరకాల నుంచి పోటీకి సిద్ధమంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసి.. పొలిటికల్ హీట్ ను ఒక్కసారిగా పెంచారు. ఈ క్రమంలో గురువారం కొండా దంపతులు రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మీనాక్షికి ఏకంగా 16 పేజీల నివేదికను వారు అందజేశారు. వరంగల్ జిల్లా గ్రూప్ రాజకీయాల గురించి అందులో వివరించినట్లు సమాచారం. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన కొండా మురళీ.. పనిచేసే వాళ్లపైనే రాళ్లు విసురుతారని అన్నారు. గ్రూప్ రాజకీయాలతో తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని కొండా మురళీ చెప్పారు. మరో పదేళ్ల పాటు రేవంత్ రెడ్డి సీఎంగా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాకు సంబంధించిన కొంత మంది పార్టీ నేతలు తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారిన ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించడంతో పాటు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తిరిగి గెలిపించుకోవడం తన బాధ్యత అని అన్నారు. తాను వెనకబడిన వర్గాల నుంచి వచ్చానని.. ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# హ్యామ్ రోడ్లు.. త్వరలోనే టెండర్లకు పిలుపు

హ్యామ్ రోడ్లను ఫైనల్ చేశామని.. త్వరలోనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈరోజు (గురువారం) ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని వెల్లడించారు. హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్లో రోడ్ల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. గత ప్రభుత్వం 42 బ్రిడ్జిలను అప్రూవల్ లేక వదిలేసిందన్నారు. ఆర్ అండ్ బీలో ఎలాంటి వివాదాలు లేకుండా పోస్టింగ్స్, ప్రమోషన్స్ ఇచ్చామని.. గత ప్రభుత్వం కనీసం ఏఈలను కూడా రిక్రూట్ చేయలేదని విమర్శించారు. రోడ్లు వేసేది ప్రజల కోసమని.. తమకు పేరు కోసం కాదన్నారు. మూడున్నరేళ్లలో ఆర్‌అండ్‌బీ ద్వారా 12 వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ ఉందన్నారు. కేంద్ర మంత్రి గడ్గారీ ఆన్ గోయింగ్ పనులకు రూ.300 కోట్లు విడుదల చేశారన్నారు. ఈ నెలలో గడ్గారి, ప్రధాన మంత్రిని కలుస్తామని.. ఆర్‌ఆర్‌ఆర్‌కు అనుమతులు తెచ్చుకుంటామన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కేసీఆర్ ఆర్ అండ్ బీని వదిలేశారని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. 'కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని విషయాలపై చర్చిస్తాం. హరీష్ రావు.. కేటీఆర్ లెక్కలోకి రారు. హరీష్ కనీసం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కూడా కాదు.. ఎమ్మెల్యేనే. ఆయనతో ఏం చర్చిస్తాం. కేసీఆర్‌తోనే లెక్క.. హరీష్‌రావు ఎవరో నాకు తెలీదు.కేసీఆర్ రోజా ఇంటికి వెళ్లి ఏం మాట్లాడారు, నీటి ఒప్పందాలపై ఎవరు సంతకం చేశారు అన్నీ మాట్లాడతాం. కేసీఆర్ చుట్టూ ఉంటూ.. కేసీఆర్‌కు చెప్పే ఫోన్ ట్యాపింగ్ చేశారు' అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు,ఈఎన్సీటీ జయ భారతి, సీఈలు మోహన్ నాయక్, లక్ష్మణ్, రాజేశ్వర్ రెడ్డి పలువురు ఎస్ఈలు, ఈ.ఈ, ఏ.ఈ తదితరులు ఉన్నారు.